నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

శనివారం 16 డిసెంబర్ 2023 | SATURDAY, DECEMBER 16, 2023 | HYDERABAD | పేజీలు PAGES : 8


హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్‌గా..

## ఆమ్రపాలి బాధ్యతల స్వీకరణ



సిటీబ్యూరో, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ): హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్‌గా ఆమ్రపాలి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అదేవిధంగా మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గానూ ఆమె బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులు ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

**వీధి కుక్కల దాడి** — వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు చిన్నారులకు గాయాలు 2






అవయవదానం.. ఎందరికో ప్రాణదానం

వీడుతున్న అపోహలు..
పెరుగుతున్న అవగాహన

అనేక మంది జీవితాల్లో
వెలుగులు నింపుతున్న జీవన్‌దాన్

నిమ్స్‌లో 31 మంది దాతల ద్వారా
384 మూత్రపిండ, 18 కాలేయ, పది గుండె,
రెండు ఊపిరితిత్తుల మార్పిడి శస్త్ర చికిత్సలు

5



# బతుకుదాం.. కలకాలం

**కన్ను తెరిస్తే జననం..** కన్ను మూస్తే మరణం.. రెప్పపాటు జీవితం.. అని మనిషి జీవిత సారాన్ని వర్ణించాడో కవి. అన్ని దానాల్లోకెల్లా అవయవదానం మిన్న.. అనేది నేటి మాట. మనిషి మృతి చెందినా.. అతడి శరీరంలోని అవయవాలు కొందరికీ పునర్జన్మను ప్రసాదిస్తున్నాయి. ఒకప్పుడు అవయవదానం అంటే చాలా మందిలో మూఢ నమ్మకాలు.. అపోహలు ఉండేవి. కానీ గడిచిన పదేండ్ల కాలంలో పరిశీలిస్తే... ప్రజల్లో అవయవదానంపై క్రమంగా అవగాహన పెరుగుతున్నది. ఇతరుల ఆయుష్షును పెంచేందుకు తమ వారి అవయవాలను ఇచ్చేందుకు దాత కుటుంబసభ్యులు అంగీకరించడమనేది గొప్ప విషయం. ఇందుకు జీవన్‌దాన్‌తో పాటు పలు స్వచ్ఛంద సంస్థల కృషి అనిర్వచనీయం. పదేండ్ల కిందట నామమాత్రంగా ఉన్న అవయవదానం ఇప్పుడు వందల సంఖ్యలోకి చేరింది. అవయవదానంలో ఒకప్పుడు వెనుకబడిన తెలంగాణ... ఇప్పుడు తమిళనాడు తర్వాత రెండో స్థానంలో నిలవడం శుభపరిణామం. జీవన్‌దాన్ కింద అవయవదానం ద్వారా అనేక మందికి పునర్జన్మ ప్రసాదించడంలో నిమ్స్ వైద్యశాల కీలక పాత్ర పోషిస్తున్నది. 2013 నుంచి ఇప్పటివరకు నిమ్స్‌లో 31 మంది దాతల ద్వారా ఏకంగా 384 మూత్రపిండ, 18 కాలేయ, పది గుండె, రెండు ఊపిరితిత్తుల మార్పిడి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. ఉస్మానియాలోనూ 77, గాంధీలో 12 అవయవ మార్పిడి ఆపరేషన్లు జరిగాయి.

-సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ)

**100 కంపెనీలు.. 10 వేల ఉద్యోగాలు**

నేడు జేఎన్టీయూలో మెగా జాబ్ మేళా 8



## ప్రగ్యా సందడి

నగరంలో శుక్రవారం నటి ప్రగ్యా నయన్ సందడి చేశారు. హైటెక్స్‌లో 22 నుంచి 'కిడ్స్ ఫెయిర్' నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్ ఆవిష్కరణకు హాజరైన ప్రగ్యా.. ఇలా ఫొటోకు పోజులిచ్చారు.

8

